Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 17 సోమవారం ఫిబ్రవరి 2025 సంపుటి :2 సంచిక: 145 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-



## 2 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని

- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కౌలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

## కాంగ్రెస్ ఈ తెలంగాణకు పట్టిన ఒక శని..

### రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం

తెలంగాణ వీణ ఫిబ్రవరి 16

కాంగ్రెస్ ఈ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన ఒక శని అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఒకప్పుడు గురుకులాల్లో చదవడానికి లక్షల మంది పిల్లలు పోటీపడేవారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి అడ్మిషన్ల కోసం సెక్రటరీ ఆఫీసు ముందు అర్థరాత్రి వరకు పడిగాపులు కాసే వారని గుర్తుచేశారు. తమ పిల్లల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడం కోసం, ప్రైవేట్ సంస్థలకు 2లో

## ఢిల్లీ ఘటనపై ప్రాథమిక నివేదిక విడుదల చేసిన రైల్వే శాఖ






ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటపై రైల్వే శాఖ ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించిందని ప్రాథమిక నివేదికలో పేర్కొంది.నిన్న రాత్రి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావడం కొంత ఆలస్యమైందని రైల్వే శాఖ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఆ సమయంలో కుంభమేళాకు వెళ్లాల్సిన ప్రయాణికులు ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ కోసం 14వ ప్లాట్‌ఫామ్‌పై వేచి ఉన్నారని తెలిపింది. ఇంతలో 12వ ప్లాట్‌ఫామ్‌పై ప్రత్యేక రైలును ప్రకటించారని చెప్పింది. దీంతో దానినే తాము ఎక్కాల్సిన రైలుగా చాలామంది భ్రమించి అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించారు.. ఇలా ప్లాట్‌ఫామ్ మారేందుకు ప్రయాణికులు అందరూ ఒక్కసారిగా కదలడంతో తొక్కిసలాట జరిగిందని పేర్కొంది.కుంభమేళాకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించిందని రైల్వే అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. ఈ ఘటనపై స్పందించిన రైల్వే శాఖ ఇప్పటికే మృతులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

## నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు



- ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్
- మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం

తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ రెడ్డి సర్కారులో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కూపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.



## మేడ్చల్ లో దారుణం...

### నడిరోడ్డుపై యువకుడి హత్య

- అందరూ చూస్తుండగా యువకుడిని కత్తులతో పొడిచి చంపిన వైనం
- సొంత తమ్ముడే హత్యకు పాల్పడినట్టు గుర్తింపు
- కన్నీరుమున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

హైదరాబాద్ శివారు మేడ్చల్ లో ఇవాళ పట్టపగలే దారుణం జరిగింది. దుండగులు నడిరోడ్డుపై ఓ యువకుడిని హత్య చేశారు. అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి అంతమొందించారు. హత్య అనంతరం ఇద్దరు దుండగులు అక్కడ్నించి పరారయ్యారు.హత్యకు గురైన యువకుడిని ఉమేశ్ (25) గా గుర్తించారు. కుటుంబ వివాదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మద్యానికి బానిసైన సొంత తమ్ముడే హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఉమేశ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా, ఘటన స్థలిలో మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ హత్య వీడియోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి.

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు..

### ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

న్యూఢిల్లీ : తెలంగాణ వీణ ఫిబ్రవరి 16

2లో



# రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు

**తెలంగాణ వీణ రాయికల్**

మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన లయన్స్ క్లబ్ రీజన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ భాగంలో భాగంగా కుంభమేళ విశిష్టతను ప్రదర్శించిన రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ను రీజన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అందుకున్నారు. ఉత్తమ కార్యదర్శి,కోశాధికారిగా కడకుంట్ల నరేష్,కట్ల నర్సయ్య,ఉత్తమ లయన్ దంపతులుగా మ్యాకల అనురాధ రమేష్ అవార్డులను అందుకున్నారు. 2024 -25 సంవత్సర లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలక్షు గుర్తింపుగా అవార్డులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి,ఆడేపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,పారిపెల్లి శివ ప్రసాద్, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# సంస్థ శ్రీ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగ భోగ్ బండారు కార్యక్రమం

**తెలంగాణ వీణ రాయికల్**

రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో సంస్థ శ్రీ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ఆదివారం భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సంఘము అధ్యకులు శ్రీ సురేందేర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సన్త్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఐదవ ధర్మ గురువని బంజారా సంస్కృతి వేషధారణ జీవన విధా రెడ్నాలతో పాటు యావత్ బంజారా జాతిని ఎకాదటికి తీసుకువచ్చిన మహనీయులని పేర్కొన్నారు, సేవాలాల్ చూపిన మార్గంలో నడుచుకోవాలని గ్రామ పెద్ద పూజారి బానోత్ హంజారియా, కిషన్ నాయక్ ఉప సర్పంచ్ భిక్యా నాయక్ పేర్కొన్నారు, గ్రామ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు బాణావత్ తిరుపతి నాయక్ మల్లయ్య వెంకటేష్ దేవేందర్ తిరుపతి కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 16 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి లో ఆదివారం డాక్టర్ అనిల్ కుమార్ తాటికొండ గాలిపెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీధన్వి న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చైతన్య పురి కరీంనగర్ వారి అధ్వర్యం లో ఉచిత మెగా నరాల వైద్య శిబిరం ఏర్పాటు చేయగా మండల కేంద్రం నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన జనం. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ తాడికొండ మాట్లాడుతూ సొంత గ్రామంలో ఉచిత వైద్య సేవలు చేయడంతో పాటు మందులు పంపిణీ చేయడం జరిగిందని. వైద్య శిబిరం లో ఉచిత సేవలు బిపి. కొలస్ట్రాల్. షుగర్ . నరాల పరీక్ష. పక్షవాతం మూర్ఛ వ్యాధి తలనొప్పి వెన్ను పూస . నడుమునొప్పి తిమ్మిర్లు హారికాళ్ళ మంటలు. తో పాటు వ్యాధిని బట్టి చికిత్సలు చేసి ఉచిత మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ దుర్గాప్రసాద్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి శ్యామలాదేవి సుధాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్లు మాధవ రెడ్డి ,పులుగారి చంద్రారెడ్డి అనందరెడ్డి, మాజి సర్పంచ్ మల్లుగారి వాణి దేవేందర్ రెడ్డి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎంద్ర ప్రమోద నారాయణ , హరిహర భజన భక్తులు సింగిరెడ్డి రమణారెడ్డి కుంభం సూర్య నారాయణ గ్రామ పెద్దలతో పాటు దాదాపు 800.మంది పేషెంట్లు పాల్గొన్నారని తెలిపారు,



# జగిత్యాల కలెక్టరేట్లో ప్రజా వాణి రద్దు

**తెలంగాణ వీణ రాయికల్**



జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు (17.2.2025)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ . సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# కాంగ్రెస్ చోద్యం చూస్తుంది తప్ప..

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఏపీ ప్రభుత్వం యథేచ్ఛగా కృష్ణా జలాలను తరలిస్తుంటే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కృష్ణా జలాల నుంచి ఏపీ ఇప్పటికే 646టీఎంసీలు వినియోగించుకుందని తెలిపారు. సాగర్ కుడి కాలువ ద్వారా గత మూడునెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో జలాలలను తరలిస్తుందని పేర్కొన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ సర్కార్ నిలువరించడం లేదని విమర్శించారు.నది జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకు పోతున్నా బోర్డుకు చలనం లేదని.. రేవంత్ సర్కార్ నోరెత్తడం లేదని కేటీఆర్ విమర్శించారు. కృష్ణా, గోదావరి నదుల్లో బొట్టును బొట్టును కాపాడుతూ బీడు భూములను కేసీఆర్ సస్యశ్యామలం చేస్తే.. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పంటపొలాలను ఎండబెట్టిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం ఏర్పడ్డ రాష్ట్రంలో ఒక్కొక్కొటిగా అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం గంగలో కలుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చేది వేసవి కాలమని.. తాగునీళ్లకు, సాగు నీళ్లకు కష్టం అని తెలిసి కూడా గాలిమోటర్లో ఢిల్లీ ట్రిప్పులు కొడ్తున్న ముఖ్యమంత్రికి అన్నదాతల గోస ఏం తెలుస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. కేఆర్ఎంబి పరిధిలోని త్రీ మెన్ కమిటీ దిక్కులేదని విమర్శించారు. సాగర్, శ్రీశైలంలో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నీమ్మకు నీరెత్తినట్టున్నగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. జాగో రైతున్న జాగో.. జాగో తెలంగాణ జాగో అని పిలుపునిచ్చారు.





## బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే

# నిధులు వృథా : కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 16**

బయ్యారంలో నాసిరకం ఖనిజం లభిస్తుంది. అక్కడ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా అవుతాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో నాసిరకం ఖనిజం లభిస్తుంది. అక్కడ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా అవుతాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. ఆదివారం వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని బిజెపి చెప్పలేదని అన్నారు.రాష్ట్రంలో చేసిన కులగణన ఏ ఒక్క బీసీ సంఘం కూడా అంగీకరించడం లేదన్నారు. రాష్ట్రంలో సర్వే పూర్తి అయి, బీసీ సంఘాలు సమర్థిస్తే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం చేపిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు.

# కుంభమేళా అర్థరహితం..

## తొక్కిసలాటకు రైల్వేనే కారణం: లాలూ ప్రసాద్ యాదవ్

**పాట్నా: తెలంగాణ వీణ ఫిబ్రవరి 16**

కుంభమేళా రద్దీ నేపథ్యంలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటపై రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. మహా కుంభమేళా అర్థరహితమని అన్నారు.

# కుంభమేళాకు పోటెత్తిన భక్తులు..

మొదటిపేజీ తరువాయి

ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభమేళాకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రయాగ్‌రాజ్ వెళ్లేందుకు శనివారం రాత్రి ఢిల్లీ రైల్వేస్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగింది. 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటన 14, 15 ప్లాట్‌ఫాంలపై జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అయితే ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి ఉంచారు. కుంభమేళాకు వెళ్లే భక్తులు భారీగా చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారి తీసినట్లు అధికారులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ ఈ తెలంగాణకు పట్టిన ఒక శని..

మొదటిపేజీ తరువాయి

లక్షలాది రూపాయలు ఖర్చుచేయకుండా నాణ్యమైన విద్య పొందేవారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ అద్భుతమైన ఫలితాలు సాధించేవారని చెప్పారు. కానీ ఇప్పుడు గురుకులాల్లో ప్రతిరోజూ ఏదో ఒక సమస్య కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫుడ్ పాయిజన్ కేసులు, విద్యార్థి ఆత్మహత్యలు, పాము కాటు సంఘటనలు, ఎలుకల బెడద.. ఫలితంగా చివరి తేదిని ఎన్ని సార్లు పొడిగించినా ఐదో తరగతి దరఖాస్తులు 80 వేలు కూడా దాటలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఇవన్నీ కేవలం ఒక ఏడాదిలోనే జరగడం గమనార్హమని పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల జీవితాలు ఆగమైనయని.. భవిష్యత్తుకు భరోసా లేదని.. ఏం తినాలన్నా, ఏ అనారోగ్యం పాలవుతారోనని ఆందోళన నెలకొందని మండిపడ్డారు. ఏ సమయంలో ఏ సంఘటన జరిగి ఆత్మహత్య చేసుకుంటారోననే భయం, పిల్లలు తల్లితండ్రులలో నెలకొందని అన్నారు. ఈ దుస్థితిపై అడిగితే కేసులు పెడుతున్నారని భయం ఉందన్నారు. ఇదంతా కేవలం నిర్లక్ష్యం, వివక్ష, అనాలోచిత విధానాల వల్ల జరుగుతున్నవేనని పేర్కొన్నారు.రాష్ట్రంలోని గురుకులాల్లో ఇంత జరిగినా కాంగ్రెస్ కు పట్టింపులేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క సమీక్ష కూడా చేయలేదని.. చేసినా అది కేవలం ఫోటోల కోసమే అని అన్నారు. కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేసిన గురుకులాలను, ఆగం చేయాలనే కోరిక, పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేయాలనే దుర్మార్గపు ఆలోచన నిజం అవుతున్నదనే సంతోషం వారిలో ఉండవచ్చని మండిపడ్డారు. కానీ ఈ పేద ప్రజలు మిమ్మల్ని విడిచిపెట్టరని.. మీరు చేస్తున్న ఈ దారుణాలను మరిచిపోరని హెచ్చరించారు. పేదల వ్యతిరేక పాలన అంతమయ్యేవరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని.. తెలంగాణను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతుంటే..

# ఏం చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 16**

తెలంగాణ నీటి ప్రయోజనాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గండి కొడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుండటం దుర్మార్గమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాలను ఏపీ అడ్డూ అదుపూ లేకుండా తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. ఈ వాటర్ ఇయర్ లోనే 646 టీఎంసీలు తరలిస్తే ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ కు పట్టవా అని నిలదీశారు. సాగర్ ఆనకట్ట కేంద్ర బలగాల ఆధీనంలో ఉందని.. వారి పర్యవేక్షణలో మాత్రమే నీటిని విడుదల చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏపీ మాత్రం ఇష్టారాజ్యంగా నీటిని తరలిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ తాగునీటి అవసరాలకు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిలువ ఉంచాల్సిన కోటాను ఏపీ తీసుకెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని మండిపడ్డారు.

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట ఘటనపై

# కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్ : తెలంగాణ వీణ ఫిబ్రవరి 16**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనలో ముగ్గురు పిల్లలు సహా 15 మంది చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల, గాయపడ్డ వారి కుటుంబాలకు ఓదార్పు అవసరమన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 140 కోట్ల జనాభా కలిగిన దేశంలో జనాన్ని కంట్రోల్ చేసేందుకు ఉత్తమమైన యంత్రాంగం అవసరమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల్ బోనాల కొండాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్స ఉత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అనంతరం స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులందర్నీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి తోపాటు వచ్చిన వారికి శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజి రెడ్డి, కాశ బోయిన భాస్కర్, విలేజ్ ప్రెసిడెంట్ బేకరీ రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, సాయి కుమార్ గౌడ్, అయిత పరంజ్యోతి, సంద్రగు శ్రీకాంత్, సతీష్, అయిత రామలింగం, అయిత రఘు రాములు, మద్దూరి రాజు, బోనాల్ రమేష్, సంతోష్, కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,



## ఎండు గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్


**తెలంగాణ వీణ, ఉప్పల్....**

ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలో ఎండు గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అల్వాల్, వెంకటాపురంకి చెందిన అభిషేక్ కుమార్ సింగ్ అనే వ్యక్తి తన బైక్ లో (5.147) కిలోల ఎండు గంజాయిని తీసుకెళ్తుండటంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. ఓంకార్ తెలిపారు.



## డయల్ యువర్ సైబర్ నేస్తం ను సద్వినియోగం చేసుకోవాలి. ఎస్పీ శరత్ చంద్ర పవార్

**చుండూరు:తెలంగాణ వీణ**



ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లోబాగంగా సైబర్ క్రైం సంబంధించిన సమస్యలు సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమం ఉదయం 11 నుండి రెండు గంటల వరకు నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్ళ ద్వారా మోసపోయిన బాధితులు ఇది సద్వినియోగం చేసుకుని అలెర్ట్ కావటానికి అవకాశం కలుగుతుందని అన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకునుటకు ఫోన్ నెంబర్ 8710792658కి డయల్ చేయగలరని ఈ సంధర్భంగా తెలిపారు.

## కొంగరా కలన్ తండా వాసులకు భూమి కేటాయించాలి

### భూమి ఆట స్థలం,గ్రేవీ యార్డు పేద వారి కి భూమి ఇవ్వాలని బన్సీలాల్ కోరారు

**ఇబ్రహీంపట్నం 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఇబ్రహింపట్నం డివిజన్ కి దరఖాస్తు చేసుకున్నా కొంగర కలాన్ తండాకు గ్రేవ్ యార్డ్, ఆటస్థలం గుడి ఇండ్లు లేని వారి కోసం ఇచ్చిన భూమిని సర్వే చేయుట గురించి, ఇబ్రహింపట్నం మండలం కొంగర కలాన్ తండా వాసులము తమరితో మనవి చేయునది సర్వే నెంబర్ 300, ప్రభుత్వ భూమిలో నూ తండాకు గ్రేవ్ యార్డ్ ఆటస్థలం గుడి ఇండ్లు లేని నిరుపేదల కోసం 2007 సంవత్సరంలో, అప్పటి ప్రభుత్వం వారు 5 ఎకరాలు భూమిని నూ తండా వాసులకు కేటాయించినారు, ఆయిన ఇప్పటి వరకు ఏమి పనులు జరగలేదన్నారు దయచేసి మా తండా వాసుల కోసం అప్పటి ప్రభుత్వం వారు కేటాయించిన 5.00 ఎకరాల భూమిని సర్వే చేయించి, మా తండా వాసులకు చూపించగలరని కాంగ్రెస్ నాయకులు బన్సీలాల్ కోరారు, ఆర్ డి ఓ పట్టించుకోవాలని మా తండా వాసులకు న్యాయం చేయాలని కోరారు.

## ఏబీసీడీ వర్గీకరణను పై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంత్రికి కృతజ్ఞతలు చెప్పిన ... బొజ్జ రాకేష్

**తెలంగాణ వీణ, హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆదివారం దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో..ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ నగరంలోని జూబ్లిహిల్స్ లో గల మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ%శీ%గా మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఏబీసీడీ వర్గీకరణను కోసం ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ మైన పోరాటానికి ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచినందుకు, బొజ్జ రాకేష్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బొజ్జ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు అనేక ఒత్తిడిలో ఎదుర్కొంటున్నారని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి పనితీరులో రాష్ట్ర ప్రభుత్వానికి అనేక అవార్డులు రివార్డులు వచ్చాయని, ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం లేక వారి సేవలకు గుర్తింపు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఫిక్స్ వేతనం రూ. 18 వేలకు పెంచి వారికి సంక్షేమ పథకాలను అమలుపరిచి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 3000 ఆశా వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసి, గ్రామస్థాయిలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో మంత్రి స్పందిస్తూ కూడా తప్పకుండా వారి యొక్క సేవలను గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ఇప్పల కుమార్, ఉప్పల్ ఇంచార్జి మాజీద్, పులి శ్రీకాంత్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయమును అందించిన పదవ తరగతి సహా విద్యార్థులు

**నెక్కొండ 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరములో పదవ తరగతి విద్యను పూర్తి చేసిన బల్యమిత్రులు అందరూ ఏకమై చిన్ననాటి బాల్య మిత్రులు ప్రతి కుటుంబానికి ఆర్థికంగా, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పోరాండ్ల రాజు ఇటీవల అప్పుల బాధతో విషం తీసుకొని మరణించారు. అట్టి విషయం తెలుసుకున్న 2003-2004 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు అందరూ కలిసి చనిపోయిన బల్యమిత్రులు పోరండ్ల రాజు కుటుంబానికి అండగా మేమున్నామంటూ ధైర్యం నింపి 41,000 వేల రూపాయలను మృతుడు రాజు కుమార్తె పోరాండ్ల దీవెన (15) పేరు మీద పోస్ట్ ఆఫీసులో డిపాజిట్ చేశారు. అదేవిధంగా గతంలో కూడా మచ్చ రమేష్ మరణిస్తే 40000, మూడు కుమారస్వామి మరణిస్తే 40000, బొంత శ్రీనివాస్ మరణిస్తే 35000 రూపాయలు ఇలా వారి పిల్లల పేర్ల మీద డిపాజిట్ చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే భూక్య హేమ చందర్ మిత్రునికి బ్రెయిన్ స్ట్రోక్ వస్తే 40000 రూపాయలు ఆసుపత్రి ఖర్చులకు అందించి ఆపదలో ఆదుకున్నారు. స్నేహం అనేది చదువుకున్న రోజులలో గుర్తుంచుకొని మరిచిపోయేది కాదని, స్నేహం అనేది బ్రతికున్నంత వరకు తోడుగా, నీడగా, కలకలం తోడు ఉండేవారని, ప్రతీ కష్ట సుఖంలో ఆదుకునేవారని 2003-2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన బ్యాచ్ వారు ఆదర్శంగా నిలుస్తున్నారు.



## కుకట్ పల్లి 143 నూతన కమిటీ రద్దు:- అల్లం నారాయణ

**కూకట్పల్లి,ఫిబ్రవరి,16,(తెలంగాణ వీణ),ప్రతినిధి, బబికాంత్**

%ఖఔజీ% (143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ గారిని కలిసి కూకట్పల్లి లో కొంతమంది వారి స్వార్థపూరితంగా వారి సొంత స్వలాబాలకొరకొరకు కూకట్పల్లికి ఏకగ్రీవంగా అందరి సంక్షేమంలో ప్రెసిడెంట్ ని ఎన్నుకున్నారని అబద్ధపు ప్రచారంతో మిమ్మల్ని కలిసి పదవి చేపట్టిన వారెవ్వరూ కూకట్పల్లి ఏ ఒక్క సభ్యులని కలవకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మిమ్మల్ని కలవడం మాకు ఆశ్చర్యంతో పాటు బాధని కలిగిస్తుందని తెలియచేస్తూ.. వెంటనే పూర్తిగా విచారణ జరిపి సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తూ.. మొన్నటి నియామక పత్రం రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్పల్లి అధ్యక్షుడు చేగురి మహేందర్ గారు తెలిపారు. అనంతరం అల్లం నారాయన గారు సానుకూలంగా స్పందిస్తూ.. నియామకపత్రాన్ని రద్దుచేస్తు.. నేనె స్వయంగా వచ్చి ఒక వారం రోజుల్లో.. అందరి సమక్షంలోనే ఎన్నికలు జరిపి అధ్యక్షున్ని నియమిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు

తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

**కృష్ణ తెలంగాణ వీణ**

మండల పరిధిలోని కున్సి గ్రామంలో మంగళవారం రోజుకందూరు రాంరెడ్డి లయన్స్ , వాకిటి శ్రీహరి అన్న సేన సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆదివారం పత్రిక సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప గౌడ,యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్ అన్నారు.ఎమ్మెల్యే సహాయంతో రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి , కంటిలో పొరలు ఉన్న వారికి మహబూబ్నగర్ ఏనుగొండ హాస్పిటల్ కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేసి వారానికి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందన్నారు.రోగులు తమ ఓటర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. గ్రామ ప్రజలందరు ఈ శిబిరానికి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె సురేష్, ఆంజనేయులు గౌడ్,కె.నారాయణ పాల్గొన్నారు.

# ప్రతిరోజు విద్యార్థులను బడికి తప్పక పంపాలి.

## ప్రధాన ఉపాధ్యాయులు సాయి రెడ్డి.

## 10/10 సాధించిన విద్యార్థికి 5000, నగదు.

**తెలంగాణ వీణ/ చిన్నశంకరంపేట: ఫిబ్రవరి 15**

ప్రతిరోజు విద్యార్థులను బడికి పంపే టట్లు తల్లిదండ్రులు చూడాలని,

మార్చిలో జరగబోయే పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంట్లో టీవీ, సెల్ ఫోన్ విద్యార్థులకు ఇవ్వకుండా చదివించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. శనివారం తల్లిదండ్రుల సమావేశం పాఠశాలలో నిర్వహించారు. అయితే ఇప్పటికే ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రీ ఫైనల్ ఎగ్జామినేషన్ కొరకు తమ పిల్లలను ఇంటి వద్ద బాగా చదివించాలని కోరారు. పాఠశాలకు విద్యార్థులను ప్రతిరోజు పంపియాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఇంటి వద్ద ఏ పనులు విద్యార్థులకు చెప్పకుండా బాగా చదివేటట్లు చూడాలని సూచించారు. బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు జంగం శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు తలారి శ్రీకాంత్ మాట్లాడుతూ, 2024 25 సంవత్సరానికి గాను పదో తరగతి గదిలో 100కు 100% ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు 5,000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు వారు విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనిషి రెడ్డి, లక్ష్మీ నారాయణ చారి, రవి సార్, ఆసిఫ్ సార్, విజయశ్రీ, శిల్ప, విద్యాసాగర్, వినోద్, వెంకటేశం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# నేడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ కే సి ఆర్ జన్మదినం





**వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ కే సి ఆర్ . జన్మదినం నేడు సోమవారము సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచన మేరకు వనపర్తి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ గారి ఆధ్వర్యంలో ముందుస్తుగా వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామంలో వ్యవసాయ రైతులు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ చిత్రపటాన్ని కెసిఆర్ ఫ్లెక్సీలను చూపుతూ ఆయన చిత్రపటానికి పూలు చల్లి ఆనందోత్సవాలతో వారి వారి పంట పొలాల్లో కేసీఆర్ రైతులకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తలచుకుంటూ కేసీఆర్ జిందాబాద్ కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి మళ్లీ కెసిఆర్ గారే ముఖ్యమంత్రిగా రావాలి అని నినాదాలు చేస్తూ రైతుల పంట పొలాల్లో కేసీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులతో పాటు బి,ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ గారితో పాటు టిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, టిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, వనపర్తి మండల టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సుగురు చిట్యాల రాము, గులాం ఖాదర్, కడుకుంట్ల శివన్న, కడుకుంట్ల తిరుపతయ్య, రాజు వర్ధన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, నీల స్వామి, దేవర్ల నరసింహ పెద్దగూడెం మాజీ సర్పంచ్ కొండన్న చిలుక సత్యం, జోయెబ్, ఆరిఫ్, పాషా, సునీల్ వాల్మీకి హేమంత్ ముదిరాజ్ ముని కుమార్ చిరువాటి శంకర్ అఖిలేంధర్ కరుణాకర్ తోట బాలరాజు శివ గౌడ్ శివ గౌడ్ తదితరులు పాల్గొని కేసీఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు

# రాజీవ్ గాంధీ హిందువే కాదు






**ఆయన తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ**

**ఫిరోజ్ పూర్వీకులు ముస్లిం సంతతికి చెందిన వారు**

**రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు**

**మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు?లి**

**కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి**

**42 శాతం బీసీ రిజర్వేషన్ల ఇస్తే...అందులో 10 శాతం ముస్లింలకు పోతాయి**

**ఈ లెక్కన బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగినట్లేలి**

**సీలను తగ్గించి మోసం చేసేందుకే కాంగ్రెస్ కులగణన పేరుతో కుట్ర చేస్తోందిలి**

**కాంగ్రెస్ నేతలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ దాదాపు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్ ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు. స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న క్రుషిని అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ఇయాళ కాంగ్రెస్ నేతల మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన. తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరం. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడు. పర్షియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుంది. కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదు. ముస్లిం మూలాలున్న పార్శీ మతస్తుడు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదు... కానీ మోదీ పక్కా ఇండియన్. మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఇని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారు.బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నరు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి... అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయి. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి. మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోంది.మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలి. అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే... ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదు. హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తాం. మమ్ముల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదు. ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తాం.

# మహనీయుల కలలు సహకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**ఇబ్రహీంపట్నం 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహనీయుల సేవలను స్మరించుకోవడం వారి స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల ద్వారా, సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు భారీగా హాజరైన పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



# రహదారుల మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నెక్కొండ 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

నెక్కొండ మండల కేంద్రం నుండి వివిధ పట్టణాలకు అనుసంధానమై ఉన్న రహదారుల మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నుండి నెక్కొండ రోడ్డు, నెక్కొండ నుండి గూడూరు రోడ్డు, కేసముద్రం నుండి నెక్కొండ రోడ్డు లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైన్ లను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నుండి నర్సంపేట రోడ్డు, మహబూబాబాద్ నుండి నర్సంపేట రోడ్డు మరియు పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులను ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ రామనపేట మండలం ఫిబ్రవరి 16**


యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణంలోని విజ్ఞాన వర్ధిని హైస్కూల్ కు చెందిన 2009-10 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం జిఎంఆర్ గార్డెన్ రామన్నపేటలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ గురువులతో కలుసుకొని వారి యొక్క అనుభూతిని అనుభవాలను వారి గురువులతో పంచుకొని సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో గురువులు గోటురి సురేష్ ,బేథోజు సత్తయ్య , ముబోషీర్,స్వామి,రామ చెంద్రం, కృష్ణ మరియు విద్యార్థులు ఆవుల శ్రీధర్ ,అక్కేనపల్లి.పూర్ణ చందర్ ,వైద్యం సాయి,ఎర్ర రాజు,శనకొండ మల్లికర్జున్,శివకుమార్ ,సురేష్ కైరంకొండ సాయి,రాజు,మహేష్, ప్రకాష్,బెల్లి మృత్యుంజయ, అజయ్,ప్రవీణ్,బుర్రి సతీష్, బండ సోనీ,రేవతి,బైరు గీత,హేమలత తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల దగ్గర పేరుక పోయినచెత్త చెదారం

## చీకటి ఉన్నందున స్ట్రీట్ లైట్ వేయాలని బన్సీలాల్ ఆరోపణ

**ఇబ్రహీంపట్నం 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ**



రంగారెడ్డి జిల్లా అదిబట్ల మున్సిపాలిటీ లోని కొంగరా తండాలో ప్రభుత్వ పాఠశాల పక్కన చెత్తని తొలగించాలని, మున్సిపాలిటీ వారిని కోరడం జరిగింది అలాగే పాఠశాల దగ్గర స్ట్రీట్ లైట్ వేయాలని చీకటి పడగానే అక్కడ పాములు తిరుగుతాయని మున్సిపాలిటీ కరెంట్ వారికి ఎన్ని సార్లు చెప్పిన ఫలితం లేదని కాంగ్రెస్ నాయకులు బన్సీలాల్ ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని లైట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరడం జరిగింది

తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా తెలుద్దాం..
జనరల్
17 సోమవారం ఫిబ్రవరి 2025


# సాయి జీనియస్ హైస్కూల్లో వీడ్కోలు హంగామా

4పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల కొరకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్చి 21 నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నందున 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు దాదాపు 12 సంవత్సరాలు ఈ పాఠశాల విద్యతోపాటు, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు అందించిందని, అవి మా బావి జీవితంలో తీపి గుర్తులుగా నిలిచిపోతాయని పలువురు పదవ తరగతి విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ మధు స్కూల్ అసిస్టెంట్ మాట్లాడుతూ, జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, విషయ పరిజ్ఞానంతో కూడిన చదువు విద్యార్థులకు అవసరమని, పునఃశ్చరణ వలన విషయం చాలా బాగా గుర్తుంటుందని అనవసర భయాలను వీడి ధైర్యంగా మరియు ఇష్టంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు . పాఠశాల కరస్పాండెంట్ రమేష్ చౌకి మాట్లాడుతూ, జీవితంలోని సవాళ్ళను, సరైన పనితీరు ద్వారా ఎదుర్కోవాలని, కాలాన్ని వృధా చేయకుండా పనిచేసి ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని, ఏ రంగంలోనైనా మార్పులు అని వార్యమని, మార్పులకు అనుగుణంగా తమను తాము మలుచుకొని విజయం దిశగా ముందుకు





సాగాలని అన్నారు . ఉపాధ్యాయుల సందేశాత్మక ఉపన్యాసాలు,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆలరించాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చౌకి సుధ, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, 9 మరియు 10 తరగతుల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# నూతన వధువువరులను ఆశీర్వదించిన ముద్దసాని కిరణ్ రెడ్డి

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 16**


యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామానికి బిజెపి మండల నాయకులు ఆవుల కళమ్మ-శ్రీనివాస కూతురు ఉమా వివాహానికి, మొగిలిపాక గ్రామానికి చెందిన మర్ల బుచ్చమ్మ - నర్సయ్య కుమారుడు మర్ల సాయికుమార్ యాదవ్ విహహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి .



# ఆపదలో అండగా పూర్వ విద్యార్థులు

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు (యం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ వాళ్ల తండ్రి. కొమ్ము నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు.అది తెలుసుకున్న కొమ్ము నరేష్,వారి స్నేహితుల 2008 - 2009,పదవ తరగతి. పూర్వ విద్యార్థులు 14 వేల 50 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం

## వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16**


యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ క్రోధి నామ సంవత్సరము,ఉత్తరాయణం,మాఘ మాసం,శుక్ల పక్షము,శిశిర ఋతువు,చవితి,ఆదివారము,

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.ఈరోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారుప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు. 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ









మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**తెలంగాణ వీణ మోత్కూరు ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కొండగడప గ్రామానికి చెందిన శాంశెట్టి కృష్ణమూర్తి కుటుంబం ఇటీవల శిరిడీ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించినందున ప్రముఖ వ్యాపారవేత్త ఎగమటి రాంరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట ఏఎంసి డైరెక్టర్ సమీర్, కస్తూరి వీరస్వామి,ఎర్రబెల్లి యాదయ్య,కెమిడి సైదులు, కారుపోతుల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి,గాధగాని శ్రీను,అలకుంట్ల నర్సింహ,అలకుంట్ల శ్రీను,శేఖర్ తదితరులు ఉన్నారు.



# ఐ ఎన్ టి యు జాతీయ అధ్యక్షునీ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి ఆదివారం హైదరాబాదులో ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి 96వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

**తెలంగాణ వీణ మోత్కూరు ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం కుల గణన అదారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రంపై వత్తిడి తెస్తామని చెప్పడంతో ఉపయోగం లేదని బిల్లు పెట్టి చట్టం చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసమే కుల గణన వ్యతిరేకిస్తున్నాయని బీసీ కులాల అణగారిన అనేక సంచార జాతులు ఇప్పటికి లెక్కల్లో లేవని వెనకబడిన బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే నని విమర్శించ్చారు. రాజ్యాగం ప్రకారం జనగణన కులగణన చేపట్టవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ బీసీల గురించి ఇక్కడ బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్రమోడీని ఒప్పించి దేశ వ్యాప్తంగా కులగణన చెప్పట్టేలా చెయ్యాలని కోరారు.

# వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు

## వాగులో జారి పడటంతో వృద్ధ దంపతులకు గాయాలు

## వృద్ధ దంపతులను రక్షిస్తున్న పోలీసులు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిద్ధిపేట మార్గంలో కొలనుపాక పెద్దవాగు పైన ఆదివారం జరిగిన ప్రమాద సంఘటనలో వృధా దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. రాజపేట మండలం నమిలే గ్రామానికి చెందిన మంత్రి వెంకటయ్య అరుణ దంపతులు ఆదివారం ఆలేరులో ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు బైకుపై బయలుదేరారు కొలనుపాక వాగు పైకి చేరిన క్రమంలో ఎదురుగా కారు వస్తుండడంతో ఎడమవైపుకు వెళ్లే సమయంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో దంపతులు ఇద్దరు వాగులో పడిపోయారు. ఇద్దరి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పక్కనే ఉన్న పోలీసు కానిస్టేబుల్ లు ఎండి యాకుబ్ పాషా, ఎం కళ్యాణ్ రాజు స్థానిక ప్రయాణికుల సహకారంతో వృద్ధ దంపతులను బయటకు తీశారు. వెంకటయ్య పరిస్థితి ఆందోళన కారణంగా ఉండడంతో 15 నిమిషాల పాటు సిసిఆర్ చేశారు. స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వెంకటయ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం.



# రేవంత్ సర్కార్ ఆరూ గ్యారంటీలను అమలు చేయకపోతే పతనం తప్పదు

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్

## ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు పిలుపు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియుజిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు మాట్లాడుతూ రేవంత్ సర్కార్ 6గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇంతవరకు పెన్షన్లు పెంచకపోవడం రైతు భరోసా పూర్తిగా అమలు చేయకుండా షరతులను విధిస్తూ అమలు చేస్తానని చెప్పటం ప్రభుత్వ చేతగాని తనం అని అన్నారు రైతులకు సాగునీరు అందించడంలో గొలుసుకట్టు చెరువులను నింపడంలో విఫలమయ్యారని విమర్శించారు రేషన్ కార్డులను ఇవ్వడంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో విఫలమయ్యారని లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అలసత్వం వహిస్తున్నార ని ఎద్దేవ చేశారు ఎన్నికల హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వ పతనం తప్పదని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో మామిడాల బాల మల్లేశం, పైసా రాందాస్ మామిడాల ప్రవీణ్,తలారి వెంకటేష్, కోలా క్రాంతి, మామిడాల రాజు,మామిడాల మహేష్,మల్లసాయి,మగ యాదగిరి, బైరి వెంకన్న, మామిడాల మధు,కాయితి వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం ఏర్పాటు చేయబడిందని మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వారి వివరాలు నమోదు చేసుకోలేదో వారికి ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించింది. కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు నమోదు చేసుకోలేదో వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం నందు, తేది: 16 ఫిబ్రవరి నుండి 28 ఫిబ్రవరి వరకు ఉదయం 9.00 గంల నుండీ సాయంత్రం 5.00 గంల వరకు వారి వివరాలను నమోదు చేసుకోగలరు. మరియు టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చును మరియు ప్రభుత్వ అధికార వెబ్సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు.




# మానవత్వం చాటుకున్న కరీంనగర్ పోలీసులు.

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్ ఒకటవ ఠాణా పరిధిలో మతిస్థిమితం లేక రోడ్డుపై తిరుగుతున్న ఓ వ్యక్తికి సపర్యలు చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు ఒకటవ పట్టణ పోలీసులు. ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో సిబ్బంది మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు తీశారు. అతన్ని శుభ్రం చేసి, స్నానం చేయించి భోజన వసతిని సమకూర్చారు. నూతన దుస్తులు అందించారు. అతని పేరు శ్రీనివాస్ వయస్సు 42 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అతని కుడి కాలుకు దెబ్బ తగిలి ఉండటంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మానసిక స్థితి సరిగా లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వ్యక్తినకి సపర్యలు చేసిన ఎస్ఐ రాజన్న, సిబ్బందిని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అజీమ్, కానిస్టేబుళ్లు కుమార్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

## భీమ్లా నాయక్ ఆద్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి భోగ్ బండార్

**తెలంగాణ వీణ మేడిపల్లి ఫిబ్రవరి 16**

బంజారాల ఆరాధ్య దైవంసద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి బోగ్ భండార్ సందర్బంగా నారపల్లి సప్తగిరి కాలనీ ఫేస్-2 లో కాలనీ అధ్యక్షుడు భీమ్లా నాయక్,సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ,శ్రీశ్రీ శ్రీ తుల్జా భవాని సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ నాయక్,బిజెపి పబ్లిక్ సిటీ రాష్ట కన్వీనర్ బానోత్ పడతీయ నాయక్,లంబాడి ఐక్య వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ధనావత్ శ్రీకాంత్ నాయక్,బంజారా గిరిజన నాయకులు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతిని ఘనంగా నిర్వహించారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# హజ్ యాత్రలో విధిగా నియమాలను, పద్ధతులను పాటించాలి

**హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రషాది**

**లబ్బయిక్ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరం విజయవంతం**

**కరీంనగర్, తెలంగాణ వీణ ఫిబ్రవరి 16**

హజ్ యాత్ర 2025 సంవత్సరానికి వెళ్లేవారు హజ్ యాత్రలో భాగంగా కనీస నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని మాస్టర్ హజ్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది సందేశం ఇచ్చారు. నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో లబ్బయిక్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మొదటి శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది హాజరై హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తిస్థాయి నియమాలను, పద్ధతులను కూలంకషంగా వివరించారు. ల బైక్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సొసైటీల ద్వారా పొందే అటువంటి సేవలు, విమానయానం, ఇమ్మిగేషన్, వసతులు, సౌకర్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి రఫీయుద్దీన్ రశాది..ముఫ్తి యునుస్ ఖాస్మి, హాఫిజ్ వసిముద్దీన్, మౌలాన హైదర్ అసాధి, హాఫీజ్ లయిఖ్ రహమాన్, లబ్బాయిక్ హజ్ సొసైటీ




అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హఖ్, ఉపాధ్యక్షుడు హాఫిజ్ ముదస్సిర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి హాఫిజ్ రిజ్వాన్, సభ్యులు అబ్దుల్ కరీం జాహిద్, హాఫిజ్ లోఖ్ మాన్, హాఫిజ్ వసీం సాధఖ్, హాఫిజ్ ఫర్హాన్, మహమ్మద్ హాఫిజ్ తో పాటు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన సుమారు 200మంది హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా.






**ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు....**

**స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....**

**ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన....**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .

# టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఒక్కనాడైనా పోరాటాలు చేశారా?

**317 జీవోకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే**

**లినిరుద్యోగుల పక్షాల ఉద్యమించింది బీజేపీయే**

**కమీషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?లి**

**వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**

**కరీంనగర్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో సంజయ్ భేటీ**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. “టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదే...”అని స్పష్టం చేశారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్స్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ ఏమన్నారంటే....ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం




సైతం పలు కేసులు పెట్టి వేధించింది. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు. నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్యం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీ సొంతం. నిరుద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర బీజేపీదే. వరంగల్, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో పోరాటాలు చేసినం. నల్లగొండ, సిద్దిపేటలో నిరుద్యోగుల పక్షాన పోరాడితే అనేక మంది కాళ్లు చేతులు విరగ్గొట్టారు. లాఠీ దెబ్బలు తిన్నారు. గ్రూప్ 1 ఉద్యోగుల పక్షాన కేంద్ర మంత్రిగా ఉంటూ మద్దతు తెలిపి పోరాటం చేసిన. బీఆర్ఎస్ నేతలు ఆనాడు గ్రూప్ 1 నిరుద్యోగుల మధ్యకు చేరి విధ్వంసం సృష్టించాలని చూశారు. తద్వారా గ్రూప్ 1 అభ్యర్థుల భవిష్యత్ ను నాశనం చేయాలని చూశారు. అందుకే ఆనాడు వాళ్ల కుట్రను తిప్పికొట్టిన. మరి ఏనాడైనా కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు తమ స్వార్థం కోసం తప్ప నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేసిన చరిత్ర లేదు. కమీషన్ల కోసం పనిచేశారు. ఈరోజు కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమీషన్ అడుగుతున్నారు. కమీషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారు.టీచర్ల కోసం నిరంతరం కొట్లాడింది మనమే. ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితరా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయి. 317 జీవో కోసం కొట్లాడింది బీజేపీ. నేను 317 జీవోను సవరించాలని కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుంటే... నా ఆఫీస్ గేట్లను గ్యాస్ కట్టర్లతో పోలీసులు కత్తిరించి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. నా ఆఫీస్ ను జేసీబీతో కూల్చాలని నాటి సీపీకి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అయినా మేం భయపడకుండా పోరాడినం. ఇప్పుడున్న టీచర్ల సంఘాలేవీ ముందుకు రాలేదు. ఒక్క తపస్ తప్ప. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచిన చరిత్ర బీజేపీదే. ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులెన్నడైనా ఒక్క పోరాటమైనా చేశారా? కుల గుణన పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ, ముస్లింలను బీసీల్లో కలుపుతుంటే పోరాడుతున్నది కూడా బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా.

# ఒక్క గ్రామం సరే... మిగతా గ్రామాల సంగతేంటి

**ఎంపిక చేసిన గ్రామాల్లోనే లబ్ధిదారులకే పథకాలు అమలు**

**మిగతా గ్రామాలకు సంబంధించి అధికారుల దగ్గర లేని సమాధానం**

**అక్కడ రైతు భరోసా డబ్బులు మాత్రమే జమ, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల జాడే లేదు**

**మండిపడుతున్న లబ్ధిదారులు**

తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16

నాలుగు పథకాలు అంటూ ప్రభుత్వం చేసిన ఆరాటం అంతా కాదు. ఇక సంక్షేమ పథకాలు దరిచేరినట్టే అంటూ ఊదరగొట్టి గ్రామ సభలు పెట్టి లబ్దిదారుల పేర్లు చదివారు. ఇక నాలుగు పథకాలు వచ్చాయి అని నమ్మించి చదివించినారు. గ్రామసభల తర్వాత గణతంత్ర దినోత్సవం నాడు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు పథకాలను లాంచనంగా ప్రారంభించారు. పథకాలు మంజూరైనట్టు లబ్ధిదారుల పేర్లు రాసి పేపర్లు అందజేశారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా రైతు కూలీ భరోసా




వచ్చినట్టే అందరూ భావించారు. ఇది అంత జరిగి 20 రోజులు అవుతున్న పథకాల అతిగతి లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఎంపిక చేసిన గ్రామాలకు రైతు భరోసా నిధులు వేయగా మిగతా వారి గ్రామాలకు ఇప్పటికీ డబ్బులు పడలేదు. ఇక రేషన్ కార్డులు మంజూరు ఇచ్చిన ఇప్పటికి నెంబర్ కేటాయించలేదు. ఇందిరమ్మ ఇళ్ల జాడలేదు రైతు కూలీ భరోసా ఇందిరమ్మ కూలి లెక్కలోనే వుంది. ఇంత దాని కోసం మరొకసారి దరఖాస్తులు చేసుకోవాలంటూ ఊదరగొట్టి ఆ జిరాక్ ఈ జిరాక్సు అంటూ ముప్పుచుప్పలు పెట్టిరాని మండి పడుతున్నారు.

## రాష్ట్ర ముదిరాజు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన – సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 16

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన ముదిరాజు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2025 సంవత్సర నూతన క్యాలెండర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజు ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులుగా ఉన్న ఏకైక జాతి అని ఇందుకోసం యువతకు స్కిల్స్ డెవలప్మెంట్ కోసం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. అత్యధికంగా ఇందులో చేరి లబ్ది పొందాలన్నారు. ముదిరాజులకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటేష్,ఉపాధ్యక్షులు విటల్,ధనరాజ్ ప్రధాన కార్యదర్శి జంగయ్య,సీఐ నర్సింగ్,భాస్కర్, ప్రసాదు, కృష్ణమూర్తి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఈ సారి వాహనాలపై సుంకాల మోత ట్రంప్ మరో నిర్ణయం

న్యూయార్క్: ఫిబ్రవరి 16(తెలంగాణ వీణ)

జనవరి 20న బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో పన్నుల భారానికి సిద్ధమయ్యారు. దేశంలోకి దిగుమతవుతున్న విదేశీ వాహనాలపై కూడా పన్నులు పెంచాలనుకుంటున్నట్టు శుక్రవారం ప్రకటించారు.ఏప్రిల్ 2 నుంచి వాహనాలపై కూడా సుంకాలు విధించనున్నట్టు ఆయన చెప్పారు. అయితే ఈ టారిఫ్‌ల గురించి ఆయన అదనపు సమాచారం ఇవ్వకపోయినా మార్చి 12 నుంచి అమలు చేస్తామని ప్రకటించిన స్టీల్, అల్యూమినియం ఉత్పత్తుల టారిఫ్‌ల మాదిరిగానే ఇది కూడా ఉండవచ్చునని భావిస్తున్నారు.



## విజేతలైన గ్రామీణ క్రీడాకారులకు బహుమతులు అందజేత

తొర్రూరు ఫిబ్రవరి 16(తెలంగాణ వీణ)

తొర్రూరు లో జరిగిన గ్రామీణ క్రీడాకారు ల కు వివిధ పోటీలలో విజేతలైన వారికి

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులకు ఆదివారం బహుమతులను అందజేశారు. బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి ఆర్జెఆర్ఎం డిగ్రీ కళాశాల మరిపెడ బాలికలు, ద్వితీయ బహుమతి చిన్న గూడూరు గ్రామ బాలికలు, గెలుచుకున్నారు.బాలుర వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి మహబూబాబాద్ విద్యార్థులు, ద్వితీయ బహుమతి వెలికట్ట విద్యార్థులు గెలుచుకున్నారు. 200 మీటర్ల పరుగు పందెం బాలికల విభాగంలో జె.నిఖిత, ద్వితీయ ఎస్. బబ్లీ, బాలుర విభాగంలో ఈ.సిద్దు, ద్వితీయ జి. రాజేష్ బ్యాట్మెంటన్ బాలుర బి.వివేక్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.విజేతలకు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని క్రీడా విభాగాలలో మంచి నైపుణ్యాన్ని సాధించడానికి ఈ గ్రామీణ ప్రాంత క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.క్రీడ నిర్వాహకులు మరియు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ నేటి యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలాంటి యువతను ప్రోత్సహించి వారి యొక్క నైపుణ్యాన్ని వెలికితీయడం కొరకు నెహ్రూ యువ కేంద్రం వారికి అన్ని విధాలుగా అవకాశాలను కల్పిస్తూ ముమ్ముందు ఎన్నో కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి వారి యొక్క ప్రతిభ కనబరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మల్లయ్య, జలకం శివకుమార్, భాస్కర్, నర్మద తదితరులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్ పేరుతో ఎన్నికలని వాయిదా వెయ్యటం సరైనది కాదు

**మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు -జూలకంటి రంగారెడ్డి**

తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 16:

రిజర్వేషన్ పేరుతో స్థానిక ఎన్నికలు వాయిదా వెయ్యటం సరైన పద్దతి కాదని సిపిఎం పార్టీ మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని యం ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలక వర్గం రద్దు అయి సంవత్సరం దాటుతున్న ఎన్నికలు జరగకపోవటం మూలాన గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉందని దీనితో గ్రామాలు సమస్య ల వలయం లో కొట్టుమిట్టు ఆడుతున్నాయని అధీ కాక రానున్నది వేసవి కాలం కావున ప్రజా ప్రతినిధులు లేకుండా గ్రామాల లో నీటి ఏద్దడిని ఎలా నివారిస్తారో ప్రభుత్వం ఒకసారి ఆలోచన చెయ్యాలని అన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో రాష్టం కుంటు బడే విదంగా ఉందని వెంటనే అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ సమస్య పై సుదీర్ఘ చర్చ జరిపి ఎన్నికలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని హామీలు అమలు చెయ్యక పోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే హామీలు అమలు చేసి పేద సబ్బండ వర్గాలకు న్యాయం చెయ్యాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం పేదలపై కపట ప్రేమ చూపిస్తుంది అని మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇందుకు ఉదాహరణ అన్నారు పేద మధ్య తరగతి వాళ్ళమీద అనేక రకాలైన ట్యాక్స్ లు వేసి కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నది అని అన్నారు జి యస్ టీ పేరుతో పన్ను వసూల్ చేసే కేంద్రం వాళ్ళకి అందాల్సిన ఫలాలను మాత్రం ఉన్నత వర్గాల జేబులు నింపుతున్నది అని ఆవేదన వ్యక్తం చేసారు ఇందుకోసం కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన లు నిరసన



కార్యక్రమాలకు పిలుపునిచ్చామని ఇట్టి కార్యక్రమం లో వామపక్ష పార్టీలే కాకుండా వామపక్ష భావజాలం ఉన్న వారు కూడా పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య, బి శ్రీనివాస్, జుట్టుకొండ మట్టయ్య, ఎల్లావుల నారాయణ, ఆకుల అరవిందు, పెదపూలు వెంకయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ లో పాల్గొన్న బీజేపీ నాయకులు

తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 16:

గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామంలో వట్టికూటి అంజయ్య కుమార్తె రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించిన సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి.వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్య , గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ,హుజుర్ నగర్ పట్టణ అధ్యక్షులు అంబళ్ల నరేష్ గౌడ్ , నర్సింగ్ నాగ సైదులు, మండవ సత్యం మరియు తదితరులు పాల్గొన్నారు.






## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు

వరంగల్/నెక్కొండ 16 ఫిబ్రవరి తెలంగాణ వీణ

వరంగల్ జిల్లా వ్యాప్తంగా మూడవ విడుత ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. ఫిబ్రవరి 13 వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన మూడవ విడత ప్రయోగ పరీక్షలు నిరాటంకంగా, ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 09 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 02 నుండి 05 గంటల వరకు రెండు వేళల్లో పరీక్షలు జరుగుతున్నాయని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ మరియు ప్రైవేట్ కళాశాలల్లో సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడుతున్నాయని తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందని, హాల్ టికెట్లను కళాశాలల లాగిన్ లలో మరియు ఇంటర్మీడియట్ బోర్డు వెబ్ సైట్ ద్వారా నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.శనివారం నాడు జిల్లా పరీక్షల కన్వీనర్ నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మరియు ఆదర్శ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రయోగ పరీక్షలను పర్యవేక్షించారు. 15 వ తేదీన ఉదయం 691 మంది విద్యార్థులకు గాను 676 హాజరయ్యారు కాగా 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 361 మంది విద్యార్థులకు గాను 339 హాజరయ్యారు కాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్ తో పాటు సభ్యులు మాధవరావు, విజయనిర్మల మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పరీక్షలను పర్యవేక్షించారు.






# మరో ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో'


మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో (%మీుతీఱశీ%). హనీఫ్ అదేని (%ఝఅవవట ూ౧వఅఱ%) ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో కూడా విడుదల చేయగా.. మంచి వసుళ్లను రాబట్టింది.ఇదిలావుంటే ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో మార్కో అందుబాటులో ఉంది. అయితే ఈ సినిమా మరో ఓటీటీలో కూడా రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహా(%మీుతీఱశీ ూఅ ూూనాూ%)లో ఈ సినిమా ఈ నెల 21 నుంచి మార్కో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.




# ఓటీటీలోకి బాలకృష్ణ 'డాకు మహారాజ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్' (%ఖఝుఎబ మీుష్ట్రుతీఝుయ%). ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహించగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటించారు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం ఫిబ్రవరి 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. అనగనగా ఒక రాజు.. చెడ్డవాళ్లందరూ డాకు అనేవాళ్లు.. కానీ మాకు మాత్రం మహారాజ్ అంటూ నెట్‌ఫ్లిక్స్ రాసుకోచ్చింది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విద్యావేత్త, ఓ పెద్ద స్కూల్‌కి అధినేత అయిన కృష్ణమూర్తి(సచిన్ ఖేడ్కర్)కి ఓ కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు(రవి కిషన్) లీజుకు తీసుకుంటాడు. అయితే.. అక్కడ తోటను పండించకుండా వన్యప్రాణులను చంపి వాటి శరీరాలతో వ్యాపారం చేస్తుంటాడు. ఈ విషయం తెలిసిన కృష్ణమూర్తి పోలీసులను ఆశ్రయిస్తాడు. త్రిమూర్తులుపై కేసు పెడతాడు. దాంతో కృష్ణమూర్తిపై పగబట్టిన త్రిమూర్తులు.. కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెడతాడు. కృష్ణమూర్తి ఇంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి(మకరంద్ దేశ్‌పాండే) ఆ విషయాన్ని పసిగట్టి వెంటనే.. చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ 'డాకు మహారాజ్'(బాలకృష్ణ)కు కబురు పంపుతాడు. నానాజీ పేరుతో డాకు మహారాజ్ ఆ ఇంట్లో డ్రైవర్‌గా చేరతాడు. అసలు ఈ 'డాకు మహారాజ్' ఎవరు? వైష్ణవి పాపకు డాకు మహారాజ్‌కు ఉన్న సంబంధం ఏంటి? ఈ కథతో బల్వంత్ ఠాకూర్(బాబీ డియోల్), నందిని(శ్రద్ధా శ్రీనాథ్)కి సంబంధ ఏంటి? అసలు ఆ ఇంట్లోకి నానాజీగా డాకు మహారాజ్ రావాల్సిన అవసరం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# శివ కార్తికేయన్ మురుగదాస్ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట





తమిళ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ (%ూ= వీబతీబష్ణుఎశీం౦%) గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన కెరియర్‌లో ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించాడు. ఆయన దర్శకత్వంలో వచ్చిన గజిని, తుపాకీ, కత్తి లాంటి సినిమాలు అయితే కోలీవుడ్ ఇండస్ట్రీ హిట్లుగా నిలిచాయి. ఇక తెలుగులో చిరంజీవితో స్టాలిన్.. మహేష్ బాబుతో స్పైడర్ మూవీని తెరకెక్కించారు. హిందీలో కూడా మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్‌తో గజిన్ రీమేక్ చేశారు. ఇక చాలా రోజులుగా డైరెక్షన్‌కు దూరంగా ఉంటున్న మురుగదాస్ తాజాగా ఒక ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే.నటుడు శివకార్తికేయన్ %-% మురుగదాస్ కాంబోలో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఎస్‌కే23 అంటూ ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో సప్త సాగర దాచే ఎల్లో(సప్త సాగరాలు దాటి) ఫేమ్ రుక్మిణి వసంత్ కథనాయికగా నటిస్తుండగా. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్‌తో పాటు గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌ను ఫిబ్రవరి 17న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# ఆరంభం అదిరిపోయేలా..

అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రం గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో చిరంజీవిపై ఉపోద్ఘాత గీతాన్ని తెరకెక్కిస్తున్నారు.హైదరాబాద్ శంకర్‌పల్లిలో వేసిన భారీ సెట్‌లో ఈ పాట చిత్రీకరణ జరుగుతున్నది. కీరవాణి స్వరపరచిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. శోబి మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చారు. మాస్ బీట్‌తో హుషారెత్తించే పాట ఇదని, చిరంజీవి డ్యాన్స్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.ఓ దైవకార్యం నెరవేర్చడానికి భువిపై జన్మించిన ఓ వ్యక్తికి, విశ్వంభర అనే లోకానికి మధ్యన ఉండే సంబంధం, కార్యసాధనలో అతను చేసే ప్రయాణం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: చోటా కె నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, రచన-దర్శకత్వం: వశిష్ట.

# కార్తీక్ ఆర్యన్‌తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న శ్రీలీల.. ఫస్ట్ లుక్ రిలీజ్

బాలీవుడ్ నుంచి వచ్చిన క్లాసిక్ చిత్రాలలో ఆషికి ఒకటి. ఈ ఫ్రాంచైజ్ నుంచి ఫస్ట్ పార్ట్ 1990లో రాగా సూపర్ హిట్ అందుకుంది. అనంతరం 2013లో ఆషికి 2 రాగా.. దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా ఆ ఏడాది చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాలో ఆదిత్య రాయ్ కపూర్, శ్రద్ధ కపూర్ జంటగా నటించారు. అయితే ఆషికి 2 వచ్చిన 12 ఏండ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు తెలుస్తుంది. టైటిల్ అనౌన్స్‌మెంట్ చేయలేదు కానీ ఈ సినిమా స్టోరీ చూస్తుంటే ఆషికి 3 అని తెలుస్తుంది.సంగీత నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాతోనే తెలుగు భామ శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ అంటూ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో కార్తీక్ ఆర్యన్ సింగర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు అనురాగ్ బసు(%ూఅబతీఝుస్త్ర దీఝంబ%) దర్శకత్వం వహిస్తుండగా.. గుల్షన్ కుమార్ %�డ% టి-సిరీస్ ప్రెజెంటేషన్, ఎ టి-సిరీస్ ఫిల్మ్స్ %�డ% అనురాగ్ బసు ప్రొడక్షన్ బ్యానర్‌లపై భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంగీత దిగ్గజం ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.





# ఓ కొత్తరకం ప్రేమకథ

నటుడిగానే కాక, గాయకుడిగా, పాటల రచయితగా, నిర్మాతగా బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తున్నారు తమిళ అగ్రనటుడు ధనుష్. ఆయన దర్శకత్వంలో వచ్చిన పా పాండి, రాయన్ చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఈ క్రమంలోనే ఆయన దర్శకత్వంలో రానున్న మూడవ సినిమా 'నిలవక్కు ఎన్ మేల్ ఎన్నాడి కోబమ్'. ఈ తమిళ సినిమా 'జాబిలమ్మ నీకు అంతకోపమా' పేరుతో తెలుగులోనూ ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటైర్టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి సంస్థ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నది.ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. జాన్వి నారంగ్ మాట్లాడుతూ 'ఈ సినిమాను తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన ధనుష్‌గారికి థాంక్స్. ఓ కొత్తరకం ప్రేమకథతో రానున్నాం.' అని చెప్పారు. ఇంకా ఈ సినిమాలో నటించిన అనికా సురేంద్రన్, రబియా, వెంకటేష్ మీనన్, రమ్య రంగనాథన్, పవీష్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: లియోన్ బ్రిట్టో, నిర్మాణం: వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written